క్లుప్తంగా

మెట్టుగుట్టపై కార్తీక మాస పూజలు

మడికొండ: 46వ డివిజన్ మడికొండలోని మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం చివరి శనివారం ఉదయం సంప్రోక్షణ అనంతరం స్వామివారికి ప్రభాతసేవతో వైభవంగా గోపూజ, అఖండ దీపారాధన, ప్రాతఃకాల మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా భక్తులు అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. రామాలయంలో స్వామివారికి విశేష అర్చనలు జరిపించారు. సాయంకాలం హరిహరులకు వైభవంగా ఆకాశ దీపోత్సవం, శివాలయంలో ప్రదోష కాల రుద్రాభిషేకం, నీరాజన మంత్రపుష్పం, నక్షత్ర హారతి, చతుర్వేద స్వస్తి, రాజోపచార పూజలు, పవళింపు సేవ నిర్వహించారు. కాగా, రెండవ ఆదివారం ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, పూజలు నిర్వహించనున్నట్లు కార్యనిర్వాహణాధికారి శేషుభారతి తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు రాగిచేడు అభిలాష్‌శర్మ, విష్ణువర్ధనచార్యులు, పారుపల్లి సత్యనారాయణశర్మ, ఆలయ సిబ్బంది, భాస్కర్, రాజమ్మ, భక్తులు పాల్గొన్నారు.

మడికొండ: 46వ డివిజన్ మడికొండలోని మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం చివరి శనివారం ఉదయం సంప్రోక్షణ అనంతరం స్వామివారికి ప్రభాతసేవతో వైభవంగా గోపూజ, అఖండ దీపారాధన, ప్రాతఃకాల మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా భక్తులు అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. రామాలయంలో స్వామివారికి విశేష అర్చనలు జరిపించారు. సాయంకాలం హరిహరులకు వైభవంగా ఆకాశ దీపోత్సవం, శివాలయంలో ప్రదోష కాల రుద్రాభిషేకం, నీరాజన మంత్రపుష్పం, నక్షత్ర హారతి, చతుర్వేద స్వస్తి, రాజోపచార పూజలు, పవళింపు సేవ నిర్వహించారు. కాగా, రెండవ ఆదివారం ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, పూజలు నిర్వహించనున్నట్లు కార్యనిర్వాహణాధికారి శేషుభారతి తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు రాగిచేడు అభిలాష్‌శర్మ, విష్ణువర్ధనచార్యులు, పారుపల్లి సత్యనారాయణశర్మ, ఆలయ సిబ్బంది, భాస్కర్, రాజమ్మ, భక్తులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

హన్మకొండ: వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా నాయిని రాజేందర్ రెడ్డి శనివారం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం, సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్కను మర్యాద పూర్వకంగా కలిశారు. వారికి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

హరీశ్‌వి దిగజారుడు వ్యాఖ్యలు

హన్మకొండ అర్బన్: బీఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు చేస్తున్నవి దిగజారుడు వ్యాఖ్యలని ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బొల్లు రమేష్‌కుమార్ ముదిరాజ్ విమర్శించారు. హరీశ్ వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి పట్టుమని 48గంటలు కాకముందు రైతుబంధు, మద్దతుధర అంటూ హడావిడి చేయడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యల వల్లనే ప్రజలు కర్రుకాల్చి బీఆర్ఎస్‌కు వాతపెట్టిరని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి దేశాన్ని ఏలిన చరిత్ర ఉందని గుర్తుచేశారు.

పార్లమెంట్‌లో తపాలా ఉద్యోగుల సమస్యలపై చర్చించాలి



హన్మకొండ: తపాలా ఉద్యోగుల సమస్యలపై పార్లమెంట్‌లో చర్చించాలని అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం హనుమకొండ డివిజన్ కార్యదర్శి బొద్దున వెంకటేశ్వర్లు కోరారు. హనుమకొండ న్యూశాయంపేటలోని స్వగృహంలో వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్‌ను సంఘం నాయకులతో కలిసి వెంకటేశ్వర్లు శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో తమ న్యాయమైన డిమాండ్లపై చర్చించాలని, గ్రామీణ తపాలా ఉద్యోగులకు కనీస వేతనం, కనీస సౌకర్యాలు కేంద్రం కల్పించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా కోరారు.

పేపర్ ప్లేట్ల తయారీ యంత్రం అందజేత

కాజీపేట రూరల్: కాజీపేట దర్గా – భట్టుపల్లికి వెళ్లే దారిలోని మదర్ ఫౌండేషన్ అనాథాశ్రమానికి జిల్లా చారిటబుల్ ట్రస్ట్ (యూఎస్ఏ) రూ.లక్ష విలువ చేసే పేపర్ ప్లేట్ల తయారీ యంత్రాన్ని ప్రవాస భారతీయుడు శనివారం అందించారు. కన్సల్టెన్సీ యజమాని వాసిర్ల మురళీధర్‌రావు, సుధా ప్లాస్టిక్స్ యజమాని శ్రవణ్ హాజరై యంత్రాన్ని ప్రారంభించారు. అమెరికాలో నివాసం ఉంటున్న ఎక్సైజ్ కాలనీకి చెందిన జిల్లా సునీల్ – మాధవి దంపతులు తమ కుమార్తె రాణి సుమేధ పేరు మీద యంత్రాన్ని బహూకరించారు.



వేలేరు : సోనియా చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ..



నడికూడ : సోనియా చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ..



శాయంపేట : కేక్ కట్ చేస్తున్న బుచ్చిరెడ్డి



ఎల్కతుర్తి : కేక్ కట్‌చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఘనంగా సోనియాగాంధీ జన్మదినోత్సవం

- సంబురాలు చేసుకున్న నాయకులు
- పండ్లు, స్వీట్లు పంపిణీ

ఎల్కతుర్తి: ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ 77వ జన్మదినోత్సవాన్ని భీమదేవరపల్లి మండలం ముల్కనూర్, ఎలక్తుర్తి మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రయాణికులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందన్నారు. ఈ ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. రాబోయో రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, మాజీ అధ్యక్షుడు సుకినె సంతాజీ, నాయకులు గోలి రాజేశ్వర్‌రావు, హింగె శ్రీకాంత్, చల్లా రవీందర్‌రెడ్డి, దాట్ల రాముడు, బొమ్మనపల్లి అశోక్‌రెడ్డి, శీలం అనిల్‌కుమార్, ముప్పు మహేందర్, మండ సుమన్‌గౌడ్, చిట్టంపల్లి అయిలయ్య, కొలుగూరి రాజు, అదారి రవీందర్, శనిగరం వెంకటేష్, పాక రమేష్, ఇరువాల ప్రకాష్, స్వరూప, అశోక్, సరోజన, గోపి, సరూప, సురేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కమలాపూర్‌లో..

కమలాపూర్: మండల కేంద్రంతో పాటు మండలంలోని ఉప్పల్‌లో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్‌తో పాటు హుజూరాబాద్–పరకాల ప్రధాన రహదారిపై కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుండపు చరణ్‌పటేల్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన గొప్ప నాయకురాలు సోనియాగాంధీ అని, సోనియాగాంధీ చొరవతోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. తెలంగాణ ప్రజలు తెలంగాణలో ఈసారి కాంగ్రెస్ పార్టీకి అధికారం అందించి సోనియాగాంధీ రుణం తీర్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ తొటం రవీందర్, హుజూరాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేశిని ఐలయ్యగౌడ్, నాయకులు బాలసాని రమేష్‌గౌడ్, కొండ రమేష్, రిక్కల నారాయణరెడ్డి, విష్ణుదాసు వంశీధర్‌రావు, కిన్నెర కృష్ణమూర్తి, బాలపురి కనుకరత్నం, పోడేటి భిక్షపతి, ప్రభాకర్‌రెడ్డి, కంబంపాటి ప్రసాద్, కూచన నర్సింగం, నాంపెల్లి ప్రభాకర్, పీఆర్ ఓదెలు, జనగాని శివకృష్ణ, కొండపాక మనీష్, ధర్ముల సదయ్య, మిట్టపెల్లి సుభాష్, సముద్రాల రమేష్, బోళ్ల విద్యాసాగర్, ఆడెపు విజయ, రజిత, రమేష్ పాల్గొన్నారు.

నడికూడలో..

నడికూడ: కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు సోనియా చిత్రపటానికి పలాభిషేకం చేసి నినాదాలు చేశారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు: కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు శనివారం ఘనంగా జరిపారు. కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, జెడ్పీటీసీ కక్కెర్ల రాధికరాజు, సర్పంచ్ పర్వతగిరి రాజు, పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్, డైరెక్టర్ రేవూరి జయపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బయ్య కుమారస్వామి, నాయకులు కోల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పరకాలలో..

పరకాల: ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీకి కానుకగా రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చిన తెలంగాణ ప్రజల ఋణం మరువలేనిదని కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు కట్కూరి దేవేందర్‌రెడ్డి, కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. అందుకే సోనియాగాంధీ పుట్టిన రోజున మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం ప్రారంభించడం గర్వంగా ఉందన్నారు. స్థానిక బస్టాండ్ కూడలిలో సోనియాగాంధీ 77వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను 100 రోజుల్లో అమలు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఎంపీపీ స్వర్ణలత, కౌన్సిలర్ జయమ్మ, నడికూడ మండల అధ్యక్షుడు దేవేందర్, డీసీసీబీ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రాంమూర్తి, నాయకులు చందర్, గోనాథ్, రాజేశ్వర్‌రావు, సాంబయ్య, శ్రీశైలం, వేణు, శ్రీధర్, శ్రీను, రాజేష్ పాల్గొన్నారు.

ఐనవోలులో..

ఐనవోలు: మండల కేంద్రంలోని నంది సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చి 60 ఏళ్ల కలను సాకారం చేసినందుకు సోనియా చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబురాలు జరిపారు. పీహెచ్‌సీలో పండ్లు పంపిణీ చేశారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించగా మండల కేంద్రంలో పలువురు మహిళలు బస్సులో ప్రయాణించారు. అదే విధంగా ఒంటిమామిడిపల్లిలో గిరుక రాజు ఆధ్వర్యంలో సోనియా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మహ్మద్ రఫీ, మధు, శ్రీకాంత్, రాములు, రాజేశ్వర్ గౌడ్, శంకర్‌రెడ్డి, మొగిలి, సంపత్, వెంకన్న, శ్రీను, మహిపాల్, కరుణాకర్, రహీం, వినయ్, వీరస్వామి, రాజు, గణేష్ పాల్గొన్నారు.

ధర్మసాగర్‌లో..

ధర్మసాగర్: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదినోత్సవాన్ని ఆ పార్టీ నాయకుడు రావుల వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. సోనియా గాంధీ చిత్రపటానికి పలాభిషేకం చేసి కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. పీఏసీఎస్ డైరెక్టర్ లెనిన్, మాజీ ఎంపీటీసీలు లక్ష్మి, రాజకుమారి, నాయకులు జాలిగపు దుర్గయ్య, కృష్ణారెడ్డి, యాకుబ్‌పాషా, ఏలియా, సాంబరాజు, అనిల్‌రెడ్డి, పాపిరెడ్డి, భూపాల్‌రెడ్డి, ప్రవీణ్, శ్రీనివాస్, గణేష్, ప్రశాంత్, కొమురమ్మ, రమ పాల్గొన్నారు.

వేలేరులో..

వేలేరు: మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శనివారం సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోనియా చిత్రపటానికి పలాభిషేకం చేసి కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. సద్దాం హుస్సేన్, రాజేశ్వర్‌రెడ్డి, లక్ష్మణ్ నాయక్, రమేష్, సంపత్, వెంకటేశ్వర్లు, సంపత్ పాల్గొన్నారు.

శాయంపేటలో..

శాయంపేట : కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చి తెలంగాణ ఇచ్చిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రకాష్‌రెడ్డి, రవి, కృష్ణమూర్తి, శంకర్, రవీందర్, రవిపాల్, రాజు, రమేష్, రఫీ, హైదర్, సాంబయ్య, కుమారస్వామి, కట్టయ్య, రాజేందర్, శ్రీనివాస్, చంద్రమౌళి, జగన్, కుమారస్వామి, శ్రీను, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఐనవోలులో..



పరకాల: కేక్ కట్ చేస్తున్న నాయకులు



ఆత్మకూరులో..



కమలాపూర్‌లో..



ధర్మసాగర్ : పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్లాలి



మాట్లాడుతున్న ఎంపీపీ జక్కుల అనిత



హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు

ఎల్కతుర్తి: మండల అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంగా ముందుకెళ్లాలని ఎంపీపీ జక్కుల అనిత అన్నారు. భీమదేవరపల్లి మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు నివేదికను చదివి వినిపించారు. ముల్కనూరు సర్పంచ్ మాడుగుల కొమురయ్య కల్యాణ మండపం నిర్మాణానికి తీర్మాణం ప్రవేశపెట్టగా సభ్యులంతా ఏకీభవించారు. అనంతరం అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుశీల నివేధిక చదివి వినిపిస్తుండగా మల్లారం సర్పంచ్ గుడెల్లి రాజిరెడ్డి అంగన్‌వాడీ సెంటర్లను ప్రతి నెల విజిట్ చేసి సమస్యలు అడిగి తెలుసుకోవాలని, వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి అబ్జల్ పాషా నివేధిక చదివి వినిపిస్తుండగా లక్షలోపు రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ ఎందుకు కాలేదని ప్రశ్నించారు. మరోసారి చేసి పరిశీలించి చూస్తామని ఆయన చెప్పారు. ఆయిల్‌పాం సాగుచేస్తున్న రైతులు డ్రిప్ పైపుల కోసం దరఖాస్తు చేసుకుంటే సబ్సిడీ ద్వారా పైపులు అందజేస్తామని ఉద్యానవనశాఖ అధికారి మానస వెల్లడించారు. జీపీల్లో ఉన్న నిధులు విద్యుత్ బకాయిలు కట్టేందుకే సరిపోతున్నాయ్ తప్పితే అభివృద్ధి చేసేందుకు సరిపోవడం లేదని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రాజిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధికి నిధులను విడుదల చేయాలని కోరారు. ఈజీఎస్ ద్వారా గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు చేపట్టామని, కానీ బిల్లులు చెల్లించలేదని అప్పులు తీసుకొచ్చిన చోట వడ్డీ పెరిగిపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ బకాయి బిల్లులను వెంటనే విడుదల చేయించాలని కోరారు. అనంతరం ఎంపీపీ మట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచే యాలని కోరారు. గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. జెడ్పీటీసీ వంగ రవీందర్, ఎంపీడీఓ భాస్కర్, ఆయా శాఖల అధికారులు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు.

రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

శాయంపేట : పంట పొలాల్లో ఉపయోగించే రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలని బీసీఐ ప్రాజెక్టు మేనేజర్ ప్రియాంకరెడ్డి అన్నారు. మండలంలోని కాట్రపల్లి, సాధోనిపల్లి గ్రామాల్లో శనివారం విషపూరిత పురుగు మందుల వినియోగంపై ప్రజ్వల్ ఎఫ్‌పీసీఎల్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోనో క్రోటోపాస్, ట్రైజోఫస్, కార్బనిజం లాంటి విషపూరితమైన పురుగు మందులను నిషేధించిందన్నారు. గర్భిణులు తమ పిల్లలకు పాలిచ్చే సమయంలో పురుగుమందు పిచికారి చేసే ప్రదేశాలతో పాటు పంట చేన్ల వద్దకు వెళ్లొదన్నారు. రసాయన ఎరువులు కాకుండా సేంద్రీయ ఎరువులను వాడాలని సూచించారు. రైతులు అధిక దిగుబడులు పొందాలంటే వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు, సలహాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు దొడ్డిపాక రవిచందర్, గౌస్, సునిల్, మనోహర్, తిరుపతి, కల్పన, భానుమతి, హిమబింధు, రాంబాబు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటా

- కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ ఇన్‌చార్జ్ ప్రణవ్



కాంగ్రెస్ పార్టీలో చేరిన వారితో వొడితల ప్రణవ్

కమలాపూర్: పార్టీ బలోపేతం కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు కంటికిరెప్పలా కాపాడుకుంటూ వారికి నిత్యం వెన్నంటే ఉంటానని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. హుజూరాబాద్ మండలం సింగాపురంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో కమలాపూర్ మండల అధ్యక్షుడు గుండపు చరణ్‌పటేల్ ఆధ్వర్యంలో శంభునిపల్లి మాజీ సర్పంచ్ బొల్లం రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ భర్త పెండ్యాల తిరుపతిరెడ్డి, మర్రిపల్లికి చెందిన తుమ్మల ఉపేందర్‌తో పాటు పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా ఆయన కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. పార్టీకోసం పనిచేసే కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందని అన్నారు. ఏ సమస్య వచ్చినా తనకు తెలుపాలని కోరారు. పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలపరుచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఓబీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ తొటం రవీందర్, నాయకులు బాలసాని రమేష్‌గౌడ్, దేశిని ఐలయ్యగౌడ్, విష్ణుదాసు వంశీధర్‌రావు, పోడేటి భిక్షపతి, జనగాని శివకృష్ణ, నాంపెల్లి ప్రభాకర్, కొండపాక మనీష్, మిట్టపెల్లి సుభాష్, సముద్రాల రమేష్, నారాయణరెడ్డి, కంబంపాటి ప్రసాద్, బాలపురి కనుకరత్నం, నల్లాని సురేష్, ప్రభాకర్‌రెడ్డి, విద్యాసాగర్, శ్రీనివాస్‌రెడ్డి, ఆడెపు విజయ, రజిత పాల్గొన్నారు.

సురేఖకు శుభాకాంక్షలు

ఖిలా వరంగల్: మంత్రి కొండా సురేఖను మున్నూరు కాపు సంఘం ప్రతినిధి గజ్జెల శ్యామ్, సభ్యులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.


‘మహాలక్ష్మి’ తో మహిళల ముఖాల్లో ఆనందం



ఎల్కతుర్తి : ముల్కనూరులో..



ఎల్కతుర్తి: బస్సు సౌకర్యాన్ని ప్రారంభిస్తున్న నాయకులు



పరకాల: ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మహిళలు

పరకాల: ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం శనివారం నుంచి అమలులోకి రావడంతో బస్సు ఎక్కిన మహిళల్లో సంతోషం విరబూసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించగా.. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ అన్ని డిపోల పరిధిలో మధ్యాహ్నం 2గంటలకు స్థానికంగా గుర్తింపు ఉన్న మహిళ అధికారులతో ప్రారంభించారు. పరకాల ఆర్టీసీ బస్టాండ్‌లో మహిళల ఉచిత ప్రయాణ కార్యక్రమాన్ని టీఎస్ మల్లక్‌పేట సోషల్ వేల్ఫేర్ ప్రిన్సిపాల్ శోభారాణి చేతుల మీదగా ప్రారంభింపజేశారు. ప్రతిఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ఇచ్చిన హామీని శనివారం అమలు చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రయాణ ప్రాంగణంలో ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డితో పాటు పలువురు నాయకులు లాంఛనంగా ప్రారంభించారు. అలాగే భీమదేవరపల్లి మండలం ముల్కనూరులోని బస్టాండ్‌లో కాంగ్రెస్ నాయకులు ఆర్టీసీ బస్సు ఎదుట కొబ్బరికాయ కొట్టి మహిళల ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రకాశ్, స్వరూప, అశోక్, సరోజన, గోపి, సురేందర్ పాల్గొన్నారు. అలాగే భీమదేవరపల్లి మాజీ మండల అధ్యక్షుడు సుకినె సంతాజీ, నాయకులు గోలి రాజేశ్వర్‌రావు, హింగె శ్రీకాంత్, చల్లా రవీందర్‌రెడ్డి, దాట్ల రాముడు, బొమ్మనపల్లి అశోక్‌రెడ్డి, శీలం అనిల్‌కుమార్, ముప్పు మహేందర్, మండ సుమన్‌గౌడ్, చిట్టంపల్లి అయిలయ్య, కొలుగూరి రాజు, అదారి రవీందర్, శనిగరం వెంకటేష్, రమేష్ పాల్గొన్నారు.

నడికూడలో..

నడికూడ: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన మహాలక్ష్మి పథకంలో భాగంగా మండల కేంద్రంలోని మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన సందర్భంగా కాంగ్రెస్ అధిష్టానంతో పాటు సీఎం రేవంత్‌రెడ్డికి మహిళలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉచిత టికెట్ సందర్భంగా తొలిరోజు ఆర్టీసీ బస్సులు మహిళలతో కిటకిటలాడాయి.

ఈ- కేవైసీ తప్పనిసరి

శాయంపేట : గ్యాస్ వినియోగదారులు ఆధార్‌కార్డు ఈ–కేవైసీ చేసుకోవాలని ఆదిరెడ్డి భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుడు దుంపల తిరుపతిరెడ్డి కోరారు. అందరూ ఆధార్ కార్డు లింక్ చేసుకోవాలని, గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి వేలిముద్ర వేయాలని సూచించారు. చివరి తేదీ ఈనెల 31 అని తెలిపారు. గ్యాస్ కనెక్షన్ పుస్తకంతో పాటు ఆధార్‌కార్డు వెంట తీసుకు రావాలని కోరారు. ఈ–కేవైసీ చేసుకోకుంటే పంపిణీ నిలిచిపోయే ప్రమాదం ఉందని తెలిపారు.

నిట్ ఉద్యోగి మృతి

కాజీపేట రూరల్: నిట్‌లో సీనియర్ కేర్ టేకర్‌గా పనిచేస్తున్న ఉద్యోగి, కాజీపేట దర్గా శాంతినగర్‌కు చెందిన మంతుర్తి చేరాలు (55) అనారోగ్య సమస్యల బాధపడుతూ శనివారం మృతి చెందారు. 2012లో గోడమీద నుంచి కిందపడ్డారు. క్రమంగా ఆరోగ్యం క్షీణించగా శనివారం మృతి చెందారు.